ప్రజాశక్తి
సోమవారం 9 జనవరి 2023
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

భారంగా బతుకు బండి

◆ వేతనాలు అందక ఇబ్బందుల్లో '108' సిబ్బంది
◆ పండగ వేళ వస్తులేనా.. అంటూ ఆవేదన
◆ సమ్మె నోటీసు ఇచ్చినా స్పందించని ప్రభుత్వం

సమాచారం అందగానే ఆగమేఘాలపై ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులు, బాధితులను వాహనంలో ఎక్కించి శరవేగంగా ఆసుపత్రులకు తరలిస్తున్నాం. మా బతుకు బండి మాత్రం భారంగా సాగుతోంది. సకాలంలో వేతనాలు అందక నిత్యావసర సరుకుల కొనుగోలు, ఇంటి అద్దెలు, పిల్లల చదువులకు తీవ్ర ఇబ్బంది పడుతున్నాం.
- విశాఖ జిల్లాలో ఓ 108 వాహన పైలెట్ ఆవేదన ఇది.

జీతాలు సకాలంలో అందక ప్రతి నెలా ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదు. వేడుకలు, పండుగలకు పిల్లలకు నూతన వస్త్రాలు కొనుగోలు చేయలేకపోతున్నాం. తోటివారు నూతన వస్త్రాలు ధరించి తిరుగుతుంటే మా పిల్లలు పాత దుస్తులతోనే ఉండాల్సి వస్తోంది.
- మరో ఉద్యోగి వ్యక్తీకరించిన బాధ ఇది.

ప్రజాశక్తి - కలెక్టరేట్

ఏ ప్రమాదం జరిగినా, పురిటినొప్పులైనా, ప్రజల ఆరోగ్యపరమైన ఎలాంటి ఇబ్బంది తలెత్తినా వెంటనే గుర్తొచ్చేది 108 అత్యవసర వాహనం. చిన్నారులు.. వృద్ధులు.. మహిళలు అనే తేడా లేకుండా, బాధితులు ఎవరైనా వెనువెంటనే ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు నిలుపుతున్న ఆ వాహనాల సిబ్బందికి మాత్రం సకాలంలో జీతాలు అందకపోవడంతో వెతలు తప్పడం లేదు. ఈ క్రమంలోనే కొన్ని ప్రాంతాల్లో సిబ్బంది నిరసనలు ప్రారంభించారు. సంక్రాంతి వంటి అత్యంత ప్రధానమైన పండగకు జీతాలు లేకపోతే ఎలా..? ఇప్పటికే అప్పులు చేసి, జీవనం సాగిస్తున్నామని, నవంబర్, డిసెంబరు నెలల వేతనం విడుదల కాకపోతే ఆర్థిక ఇబ్బందులు మరింత పెరుగుతాయని పలువురు వాపోతున్నారు.

ధర్నా చేస్తున్న 108 ఉద్యోగులు (ఫైల్ ఫొటో)

ఉమ్మడి విశాఖ జిల్లాలో 108 అత్యవసర వాహనాలు 46 ఉన్నాయి. పైలట్లు, ఇఎంటిలు 260 మంది పనిచేస్తున్నారు. పైలట్లకు నెలకు రూ.28 వేల నుంచి రూ.38 వేల వరకు, ఇఎంటిలకు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు వేతనం చెల్లించాల్సి ఉంది. ఫోన్ చేసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సేవలు అందించే ఈ ఉద్యోగులు వేతనాల కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. ఏ నెలలోనూ వేతనం సక్రమంగా అందడం లేదని పలువురు వాపోతున్నారు. బకాయిలు విడుదల చేయండని ఆందోళనకు దిగి డిసెంబర్ 5న సమ్మె నోటీసు ఇస్తే ఒక నెల విడుదల చేసి మమ అనిపించారని వీరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బహిరంగంగా గళం విప్పితే వేటు పడుతుందనే భయంతో, ఆలస్యమైనా వేతనాలు వస్తాయనే ఆశతో అప్పులు చేసి కుటుంబ అవసరాలు తీరుస్తున్నామని మిగతా 2లో..

అభిమానులకు అభివాదం చేస్తున్న చిరంజీవి, రవితేజ

వాల్తేరు వీరయ్య సందడి

◆ విశాఖకు పోటెత్తిన చిరు అభిమానులు
◆ ఇక్కడే స్థిరపడాలని ఉంది : చిరంజీవి

వార్త మెయిన్‌లో..

బైపాకు తెలంగాణ సిఎం కెసిఆర్ ఆహ్వానం

బిఆర్ఎస్ విశాఖ పగ్గాలు అప్పగించే అవకాశం ?

ప్రజాశక్తి -గ్రేటర్ విశాఖ బ్యూరో : రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు, విశాఖకు చెందిన సీనియర్ అడ్వకేట్ బైపా అరుణ్‌కుమార్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు నుంచి ఆదివారం ఆహ్వానం లభించింది. ఇటీవలే కెసిఆర్ భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్)గా తెరాసను నామకరణం చేసిన తర్వాత తెలుగు రాష్ట్రాల్లోని ఏపిపై మరింత దృష్టిసారిస్తున్న విషయం తెలిసిందే. ఈ మిగతా 2లో..

బైపా అరుణ్ కుమార్

ముగిసిన గ్లోబల్ హెల్త్ సమ్మిట్

▶ వార్త మెయిన్‌లో..

స్టీల్‌ప్లాంట్ జోలికొస్తే తాట తీస్తాం

▶ వార్త 2లో..

ప్రశాంతంగా గ్రూప్ -1 స్క్రీనింగ్ పరీక్ష

▶ వార్త 2లో..

పోటాపోటీగా ముగ్గులు వేస్తున్న మహిళలు

ప్రజాశక్తి - వైశ్యరాజు జ్యుయలర్స్ ఆధ్వర్యాన..

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

◆జోష్ నింపిన సంక్రాంతి సంబరాలు
◆ ప్రదర్శనలతో ఆకట్టుకున్న చిన్నారులు, మహిళలు

వార్త 8లో..

సచివాలయాల్లో పారదర్శక రిజిస్ట్రేషన్ సేవలు

◆ భూముల రీ సర్వే పూర్తయిన గ్రామాలకు వర్తింపు
◆ లక్ష్యం చేరుకొనే దిశగా కృషి
◆ 'ప్రజాశక్తి'తో రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపుల శాఖ డిఐజి బాలకృష్ణ

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

'ఈ ఆర్థిక సంవత్సరం (2022-23) డిసెంబరు వరకు నిర్దేశిత ఆదాయ లక్ష్యంలో 71 శాతం అయింది. ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి వార్షిక లక్ష్యం పూర్తవుతుందని భావిస్తున్నాం. రిజిస్ట్రేషన్ సేవలు ప్రజలకు మరింత చేరువకావాలన్న ప్రభుత్వ ఆలోచనకు తగినట్లు భూముల రీ సర్వే పూర్తయిన గ్రామాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు ఆ పరిధిలోని సచివాలయాల్లో ప్రారంభించాం. రిజిస్ట్రేషన్లలో ఎటువంటి పొరపాట్లకూ అవకాశంలేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం' అని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపుల శాఖ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ జి.బాలకృష్ణ తెలిపారు. 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ శాఖ ఆదాయ లక్ష్యం, తొమ్మిది నెలల్లో సమకూరిన ఆదాయ వివరాలు, అందిస్తున్న సేవలను తెలిపారు. ఆ విషయాలు ఆయన మాటల్లోనే...

ఉమ్మడి విశాఖపట్నం జిల్లా వార్షిక లక్ష్యం ఎంత ?

2022-23 ఆర్థిక సంవత్సర లక్ష్యం రూ.1449.59 కోట్లు. స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు కింద డిసెంబరు నాటికి తొమ్మిది నెలల కాలంలో రూ.1064.25 కోట్లు

రావాల్సివుండగా, రూ.750.11 కోట్లు ఆదాయం వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి వార్షిక లక్ష్యం చేరుకుంటామని భావిస్తున్నాం.

గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు ప్రారంభించారా ?

రెండు దశల్లో భూముల రీ సర్వే పూర్తయిన గ్రామాలకు చెందిన సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు ప్రారంభించాం. ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు మరింత చేరువకావాలన్న ప్రభుత్వ ఆలోచన ప్రకారం రీ సర్వేలు పూర్తయిన సచివాలయాల్లో మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

భారంగా బతుకు బండి

పలువురు ఉద్యోగులు వాపోతున్నారు.

వేతన బకాయిలపై ఎన్నికల సమయంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలంటూ కొందరు 108 ఉద్యోగులు కొన్ని ప్రాంతాల్లో ఇటీవల నిరసనలు చేపట్టారు. సమస్యల పరిష్కారం కోరుతూ ఇప్పటికే సమ్మె నోటీసు ఇచ్చారు. దీనిపై ఉన్నతాధికారులు సమీక్షించినా.. నివేదిక మాత్రం వెలువడలేదని చెబుతున్నారు. ఈ అంశంపై 108 వాహనాల జోనల్ మేనేజరు కె.గణేష్ మాట్లాడుతూ అక్టోబరు నెల వేతనం ఇటీవల విడుదలైందన్నారు. మిగిలిన బకాయిలు త్వరలోనే విడుదలయ్యే అవకాశం ఉందన్నారు.

సచివాలయాల్లో పారదర్శక రిజిస్ట్రేషన్ సేవలు

రిజిస్ట్రేషన్లను అందుబాటులోకి తీసుకొచ్చాం.

సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు ఎలా వున్నాయి ?

సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు సక్రమంగా, సమర్ధవంతంగా జరుగుతున్నాయి. సేవల్లో జవాబుదారీతనం, పారదర్శకత పెంచాలని ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం. ఆ సేవల ఫలితాలు సచివాలయాల ద్వారా కనిపిస్తున్నాయి.

ఎన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి ?

ఉమ్మడి జిల్లాలో 19 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. ప్రస్తుత అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, చోడవరం, కె.కోటపాడు, కోటవురట్ల, లంకెలపాలెం, మాడుగుల, నక్కపల్లి, నర్సీపట్నం, సబ్బవరం, యలమంచిలి, విశాఖపట్నం జిల్లాలో ఆనందపురం, భీమునిపట్నం, ద్వారకానగర్, గాజువాక, గోపాలపట్నం, మధురవాడ, పెందుర్తి, విశాఖపట్నం, పెదగంట్యాడ రిజిస్ట్రేషన్ కార్యాలయాలున్నాయి.

బైపాకు తెలంగాణ సిఎం కెసిఆర్ ఆహ్వానం

నేపథ్యంలో ఎపిలో తన రాజకీయ కార్యకలాపాల నిర్వహణకు జిల్లాల వారీగా వివిధ రంగాల్లో నిపుణులను ఎంపిక చేసుకుంటున్నట్లు భోగట్టా. ఈ క్రమంలో విశాఖకు చెందిన సీనియర్ న్యాయవాది, గతంలో పాయకరావుపేట నుంచి ప్రజారాజ్యం పార్టీ తరపున పోటీచేసి ఓటమి చెందిన బైపా అరుణ్‌కుమార్‌కు ఆహ్వానం పంపారు. సోమవారం ఆయన హైదరాబాద్ వెళ్తున్నారు. సామాజిక, దళిత ఉద్యమ కార్యక్రమాల్లో బైపా తనదైన శైలిలో పాల్గొంటూ వస్తున్నారు. ఇటీవలే విశాఖ నగరానికి తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ విచ్చేసి ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, సివిల్ సర్వీసెస్‌లో స్థానం సంపాదించాలని చూసేవారికి తెలంగాణలో ల్యాప్‌టాప్‌లు, కోచింగ్ సెంటర్లకు ఫీజులను తాము చెల్లిస్తున్నట్లు చెప్పారు. విశాఖలోని అంబేద్కర్ భవన్‌ను ఆ మంత్రి సందర్శించిన సందర్భంలో బైపా కూడా ఆయనకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అంబేద్కర్ మెమోరియల్ సొసైటీకి ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ రూ.లక్ష విరాళం అందజేశారు.

బిఆర్ఎస్ పార్టీ ఏం చేయబోతోంది ?

బిఆర్ఎస్ పార్టీని ఉమ్మడి విశాఖ జిల్లాలో బలోపేతం చేసే దిశగా కెసిఆర్ పావులు కదుపుతున్నట్లు, అందుకు బైపాయే సరైన వ్యక్తిగా భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. బిఆర్ఎస్ ఇప్పటికే వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరగనివ్వబోమని, ఒకవేళ జరిగినా తాము అధికారంలోకి వస్తే వెనక్కి తెస్తామని నొక్కి చెప్పింది. అలాగే ఎల్ఐసిని ప్రైవేటీకరణ కాకుండా పరిరక్షణ పోరాటంలో పాల్గొంటామని కెసిఆర్ హామీ ఇచ్చారు. 'బిజెపిది ప్రైవేటైజేషన్ విధానం అయితే తమది నేషనలైజేషన్' అంటూ ప్రభుత్వ రంగ సంస్థల రక్షణకు బిఆర్ఎస్ కట్టుబడి ఉంటుందని తేల్చిచెప్పారు. ఈ విధానం తీసుకోవడంతో దేశంలో బిఆర్ఎస్ పార్టీపైనా చర్చ జరిగే అవకాశం ఉంది. అరుణ్‌కుమార్ ఈ సందర్భంగా 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ 'దళిత, గిరిజన, బహుజనుల రక్షణ కోసం ప్రభుత్వ రంగం ఉండాలి. స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపైనా ఉంది. కెసిఆర్ ఆహ్వానం మేరకు హైదరాబాద్ వెళు తున్నాను' అని తెలిపారు.

శారీరక దారుఢ్య పరీక్షలపై నిర్లక్ష్యం వద్దు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : పోలీసు నియామకాల్లో శారీరక దారుఢ్య పరీక్షలపై నిర్లక్ష్యం ప్రమాదానికి దారితీస్తుందని మహారాణిపేట సిఐ సోమశేఖర్ పేర్కొన్నారు. అల్లూరి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీసు శిక్షణ తరగతుల శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాత పరీక్షలతో పాటు శారీరక దారుఢ్య పరీక్షలోనూ అర్హత సాధించడం చాలా అవసరమన్నారు. సరైన శిక్షకుల పర్యవేక్షణలో మెళకువలు నేర్చుకోవడం ద్వారా సులభంగా అడ్డంకులను అధిగమించవచ్చన్నారు. పోలీసు ఉద్యోగాలకు సన్నద్ధం అవుతున్న యువత సరైన ఆహార నియమాలు పాటించాలని, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు గురికాకుండా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో అల్లూరి స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.అభిమన్యు, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రావణ్ పాల్గొన్నారు.

గ్రీటింగ్ కార్డుల తయారీపై శిక్షణ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : బాల వికాస ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఎంవిపి.కాలనీలోగల ఎస్‌విపిపి వివిఎంసి డిగ్రీ కళాశాల సెమినార్ హాల్‌లో సంక్రాంతి గ్రీటింగ్ కార్డుల తయారీపై ఉచిత శిక్షణ వర్క్‌షాప్ నిర్వహించారు. సీనియర్ కార్టూనిస్ట్ పివిఆర్.మూర్తి గ్రీటింగ్ కార్డుల తయారీలో మెళకువలను వివరించారు.

స్టీల్‌ప్లాంట్ జోలికొస్తే తాట తీస్తాం

ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు హెచ్చరిక

ప్రజాశక్తి - గాజువాక : దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న వైజాగ్ స్టీల్‌ప్లాంట్ జోలికొస్తే తాట తీస్తామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు జె.అయోధ్యరామ్, ఎన్.రామారావు, మంత్రి రాజశేఖర్ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నడుపూరు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నడుపూరులో ఆదివారం 24 గంటల నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దీక్షలకు మద్దతు తెలుపుతూ వారు మాట్లాడారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ కోసం భూములు త్యాగం చేసిన వారిలో నేటికీ 8500 మంది నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించలేదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేస్తామంటే చూస్తూ ఊరుకోబోమన్నారు. పోరాటాలతో సాధించుకున్న స్టీల్‌ప్లాంట్‌ను పోరాటాలతోనే రక్షించుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, కార్మిక సంఘాల నాయకులు తాటికొండ జగదీష్, నీరుకొండ రామచంద్రరావు, మంత్రి గోపి, ములంపాక ప్రసాద్, పల్లం గోపి, రౌత్ గోవింద్, గొంతిన జగదీష్ కుమార్, జాగారాపు రాంబాబు, పల్లం అప్పలరాజు, గనిరెడ్డి శ్రీను, బత్తిన భానుకిరణ్, కొనుటి శివశంకర్, శిర రమేష్, పితాని భాస్కర్, పితాని పాత్రుడు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రూప్ -1 స్క్రీనింగ్ పరీక్ష

ప్రజాశక్తి - కలెక్టరేట్ : జిల్లాలో ఆదివారం గ్రూప్ -1 స్క్రీనింగ్ టెస్ట్ 42 పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా సాగిందని, 11,559 మంది అభ్యర్థులు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. పరీక్ష నిర్వహణ కోసం 42 మంది జిల్లా అధికారులను లైజన్ ఆఫీసర్లగా నియమించి వారి ద్వారా ఆర్మ్‌డ్ గార్డ్‌ల నిఘా పర్యవేక్షణలో ప్రశ్నా పత్రాలను, ఒఎమ్ఆర్ షీట్లను పరీక్షా కేంద్రాలకు రెండు గంటల ముందుగా పంపించామన్నారు. స్క్రీనింగ్ జోనల్ కో-ఆర్డినేటర్లుగా విశాఖ రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహిబ్ వ్యవహరించారన్నారు.

షోరూంను ప్రారంభిస్తున్న రాజీవ్ సంఘ్వీ

విశాఖలో.. బివైడి షోరూం ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : ప్రపంచంలో అగ్రగామి నూతన ఇంధన వాహన తయారీదారు సంస్థగా పేరొందిన బివైడి విశాఖలో తన మొట్టమొదటి ప్యాసింజర్ షోరూంను ఆదివారం ప్రారంభించింది. ఈ షోరూంను పిపిఎస్ మోటార్స్ నిర్వహించనుందని నిర్వాహకులు తెలిపారు. తొలుత షోరూంను విశాఖపట్నం పిపిఎస్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ సంఘ్వీ, బివైడి ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్ గోపాలకృష్ణన్ ప్రారంభించారు. బివైడి ప్రగతిని వివరించారు.

బాబు, పవన్‌ల కలయిక అవసరం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలయిక ఒక చారిత్రక అవసరమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ అన్నారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎపిలో దుర్మార్గమైన పాలన అంతంకావాలంటే భావసారూప్య పార్టీల మధ్య ఐక్యత అవసరమన్నారు. చీకటి జీవోలను తెచ్చి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. రాబోయే ఎన్నికలలో గుడివాడ అమర్‌నాథ్‌ను చిత్తుచిత్తుగా ఓడించడానికి అనకాపల్లిలో కాపు సామాజిక తరగతి సిద్ధంగా ఉందన్నారు. బాబు, పవన్‌ల కలయిక అరాచకవాదుల గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తుందన్నారు. ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తానన్న పాలకుల మాటలు ఒట్టి నీటి మూటలు అయ్యాయని తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE I ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM
O.S. 476/2014

Between :
Manthena Ramakrishna Raju ...Plaintiff
And
Pidintla Ramaratnam @ Kuncham Ramaratnam & 2 others ...Defendants

SUMMONS

To,
D-1: Pidintla Ramaratnam @ Kuncham Ramaratnam, W/o. Late Konda Reddy, Permanent R/at D.No. 9-9-46/6/1, Mangapuram Colony, Lawson's Bay Colony Post, Visakhapatam-17, Presently R/at Flat No.304, 3 rd Floor, Deepak Apartment, Doctor's Colony, Pedawaltair, Visakhapatnam-17
D-2: Pidintla Subhakar, S/o. late Konda Reddy, **Rest-do-**

Please take notice that the plaintiff has filed the above suit against you defendants 1 & 2 and you have not received notices and avoiding the same and the suit is posted to **20-01-2023** for notice to you. If you have any objections in the above matter you may appear before the Hon'ble Court in person or through Advocate at **10:30 A.M** on **20-01-2023** failing which the Hon'ble Court decided as per merits.

S.S.N. RAJU & S. ROHINI RAJU
Advocates, Visakhapatnam-17,
Cell: 9440777768 & 9963632525.

BEFORE THE HONOURABLE COURT OF II ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM
I.A. 472 /22 IN O.S. 107 / 2022

Between:
Mr. Atchi Subba Reddy ...Plaintiff
AND
Atchi Mohana Reddy and 8 others ... Defendants

Respondent No. 5 :
Atchi Satyanarayana Reddy, alias Anand, s/o Aatchi Visweswara Reddy, aged about 55 years, Hindu by religion, Residing at Dr.No.54-11-13/5, Gazetted officers colony, Isakathota, Visakhapatnam– 530022

Respondent No. 8 :
Seerapu Satyavathi, daughter of late Aatchi Satyanarayan Reddy, Wife of S.Narsinga Rao, aged about 60 years, Hindu by religion, Residing at Dr.No. 54-11-24/6, Plot No. 101, Mohan Garden Apartment, G.O.S colony, Krishna college Road,Visakhapatnam-530022.

Please take notice that the above suit filed by the plaintiff against you and other defendants, stands posted to **09-02-2023** for your appearance. If you have any objection you may attend either personally or through an Advocate before the above said court by **10.30 A.M,** failing which the matter will be decided exparte in your absence.

Hearing **Date: 09-02-23**
(By Order of the Court)
Md.Habeebullah, Smt. V.Usha Rani, S.M.Zahurullah, Asfiya Mohammed, B.Kumar Swamy, B. Venkatesh, C.Sanni Babu, Peetla Eswara Rao, M. Naga Rani, ADVOCATES "Basith Villa", D.No.13-28-6, Maharanipeta, Visakhapatnam-530002,
Mobile : 9849296658.

BEFORE THE HONOURABLE COURT OF II ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM
O.S. 107 / 2022

Between:
Mr. Atchi Subba Reddy ...Plaintiff
AND
Atchi Mohana Reddy and 8 others ...Defendants

Defendant No. 5 :
Atchi Satyanarayana Reddy, alias Anand, s/o Atchi Visweswara Reddy, aged about 55 years, Hindu by religion, Residing at Dr.No.54-11-13/5, Gazetted officers colony, Isakathota, Visakhapatnam– 530022

Defendant No. 8 :
Seerapu Satyavathi, daughter of late Atchi Satyanarayan Reddy, Wife of S.Narsinga Rao, aged about 60 years, Hindu by religion, Residing at Dr.No. 54-11-24/6, Plot No. 101, Mohan Garden Apartment, G.O.S colony, Krishna college Road, Visakhapatnam-530022.

Please take notice that the above suit filed by the plaintiff against you and other defendants, stands posted to **09-02-2023** for your appearance. If you have any objection you may attend either personally or through an Advocate before the above said court by **10.30 A.M,** failing which the matter will be decided exparte in your absence.

Hearing **Date: 09-02-23**
(By Order of the Court)
Md.Habeebullah, Smt. V.Usha Rani, S.M.Zahurullah, Asfiya Mohammed, B.Kumar Swamy, B. Venkatesh, C.Sanni Babu, Peetla Eswara Rao, M. Naga Rani, ADVOCATES "Basith Villa", D.No.13-28-6, Maharanipeta, Visakhapatnam-530002,
Mobile: 9849296658.

BEFORE THE HONORABLE IV ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM
O.S. 32 /2022

Between:
Mr. Ghanshyam Sharma ... Plaintiff

And:
1. Mr.Mohammed Yahava Abdul Gani Batatawala
2. Mrs. Sharmeen Mohammed Yahya Batatawala
3. M/s. A.G.Constructions, Representing by Mohammad Yahya Abdul Gani Batatawala

... DEFENDANTS

Defendant No. 3 :
M/s A.G. Constructions, Representing by Mohammad Yahya Abdul Gani Batatawala, O/at D.No. 28-3-9, Krishna Towers, Behind Bommana Brothers, Jagadamba Junction,Visakhapatnam.

Please take notice that the above suit filed by the plaintiff against you and other defendants, stands posted to **27-01-2023** for your appearance. If you have any objection you may attend either personally or through an Advocate before the above said court by 10.30 A.M, failing which the matter will be decided exparte in your absence.

Hearing Date: 27-01-2023
(By Order of the Court)
Md.Habeebullah,Smt. V.Usha Rani, S.M.Zahurullah, Asfiya Mohammed, B.Kumar Swamy, B. Venkatesh, C.Sanni Babu, Peetla Eswara Rao, M.Naga Rani, ADVOCATES "Basith Villa", D.No.13-28-6, Maharanipeta, Visakhapatnam-530002, Mob: 9849296658.

BEFORE THE HONORABLE IV ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM
O.S. 26 /2022

Between:
Mr. Ghanshyam Sharma ... Plaintiff

And:
1. Mr.Mohammed Yahava Abdul Gani Batatawala
2. Mrs. Sharmeen Mohammed Yahya Batatawala
3. M/s. A.G.Constructions, Representing by Mohammad Yahya Abdul Gani Batatawala

... DEFENDANTS

Defendant No. 3 :
M/s A.G. Constructions, Representing by Mohammad Yahya Abdul Gani Batatawala, O/at D.No. 28-3-9, Krishna Towers, Behind Bommana Brothers, Jagadamba Junction,Visakhapatnam.

Please take notice that the above suit filed by the plaintiff against you and other defendants, stands posted to **27-01-2023** for your appearance. If you have any objection you may attend either personally or through an Advocate before the above said court by 10.30 A.M, failing which the matter will be decided exparte in your absence.

Hearing Date: 27-01-2023
(By Order of the Court)
Md.Habeebullah,Smt. V.Usha Rani, S.M.Zahurullah, Asfiya Mohammed, B.Kumar Swamy, B. Venkatesh, C.Sanni Babu, Peetla Eswara Rao, M.Naga Rani, ADVOCATES "Basith Villa", D.No.13-28-6, Maharanipeta, Visakhapatnam-530002, Mob: 9849296658.

BEFORE THE HONORABLE IV ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM
I.A. 34/ 2022 IN O.S. 32 /2022

Between:
Mr. Ghanshyam Sharma ... Petitioner / Plaintiff

And:
1. Mr.Mohammed Yahava Abdul Gani Batatawala
2. Mrs. Sharmeen Mohammed Yahya Batatawala
3. M/s. A.G.Constructions, Representing by Mohammad Yahya Abdul Gani Batatawala

... Respondents / Defendants

Respondent No. 3 :
M/s A.G. Constructions, Representing by Mohammad Yahya Abdul Gani Batatawala, O/at D.No. 28-3-9, Krishna Towers, Behind Bommana Brothers, Jagadamba Junction,Visakhapatnam.

Please take notice that I.A. 34/ 2022 in the above suit filed by the plaintiff against you and other defendants, stands posted to **27-01-2023** for your appearance. If you have any objection you may attend either personally or through an Advocate before the above said court by 10.30 A.M, failing which the matter will be decided exparte in your absence.

Hearing Date: 27-01-2023
(By Order of the Court)
Md.Habeebullah,Smt. V.Usha Rani, S.M.Zahurullah, Asfiya Mohammed, B.Kumar Swamy, B. Venkatesh, C.Sanni Babu, Peetla Eswara Rao, M.Naga Rani, ADVOCATES "Basith Villa", D.No.13-28-6, Maharanipeta, Visakhapatnam-530002, Mob: 9849296658.

BEFORE THE HONORABLE IV ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM
I.A. 18/ 2022 IN O.S. 26 /2022

Between:
Mr. Ghanshyam Sharma ... Petitioner / Plaintiff

And:
1. Mr.Mohammed Yahava Abdul Gani Batatawala
2. Mrs. Sharmeen Mohammed Yahya Batatawala
3. M/s. A.G.Constructions, Representing by Mohammad Yahya Abdul Gani Batatawala

... Respondents / Defendants

Respondent No. 3 :
M/s A.G. Constructions, Representing by Mohammad Yahya Abdul Gani Batatawala, O/at D.No. 28-3-9, Krishna Towers, Behind Bommana Brothers, Jagadamba Junction,Visakhapatnam.

Please take notice that I.A. 18/ 2022 in the above suit filed by the plaintiff against you and other defendants, stands posted to 27-01-2023 for your appearance. If you have any objection you may attend either personally or through an Advocate before the above said court by 10.30 A.M, failing which the matter will be decided exparte in your absence.

Hearing Date: 27-01-2023
(By Order of the Court)
Md.Habeebullah,Smt. V.Usha Rani, S.M.Zahurullah, Asfiya Mohammed, B.Kumar Swamy, B.Venkatesh, C.Sanni Babu, Peetla Eswara Rao, M.Naga Rani, ADVOCATES "Basith Villa", D.No.13-28-6, Maharanipeta, Visakhapatnam-530002, Mob: 9849296658.

గురుకుల పాఠశాలలో విద్యార్థుల కొట్లాట

ప్రజాశక్తి - ఆరిలోవ : శ్రీకృష్ణాపురం డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో పదో తరగతి, ఇంటర్ విద్యార్థుల మధ్య కొట్లాట చోటుచేసుకుంది. పదో తరగతి విద్యార్థి స్వల్పంగా గాయపడ్డాడు. ఈ కొట్లాట చూసి అక్కడ ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురయ్యారు. కొట్లాటను ప్రత్యక్షంగా చూసిన విద్యార్థుల తల్లిదండ్రుల కథనం ప్రకారం... ఆదివారం మధ్యాహ్నం విద్యార్థులంతా భోజనం కోసం క్యూలో నిల్చున్నారు. పదోతరగతి విద్యార్థి మహేష్ లైన్లో కాకుండా మధ్యలో వచ్చి నిల్చున్నాడని ఇంటర్ విద్యార్థి అడ్డుకున్నాడు. దీంతో ఇద్దరి మధ్య వివాదం చోటుచేసుకుంది. అది పెద్ద గొడవగా మారింది. మహేష్‌పై ఇంటర్ విద్యార్థులు మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారు. వార్డెన్, సిబ్బంది అప్రమత్తమై అడ్డుకున్నా లెక్కచేయలేదు. గేటు బయటకు పారిపోయిన మహేష్‌ను లోపలకు తీసుకొచ్చి మరీ దాడికి పాల్పడ్డారు. ఆదివారం పిల్లలను కలిసేందుకు వచ్చిన పలువురు తల్లిదండ్రులు ఈ ఘటనపై పోలీసులకు ఫోన్‌లో సమాచారమందించారు.

తల్లిదండ్రుల ఆందోళన

తమ పిల్లలు ఇక్కడ ఉంటే రక్షణ లేదని, తీసుకువెళ్లిపోతామని పలువురు ఆందోళన చేశారు. ప్రిన్సిపల్ అందుబాటులో ఉండరని, ఇక్కడి విద్యార్థులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, లేకుంటే పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు.

అందుబాటులో ఉండని ప్రిన్సిపల్

గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్, సిబ్బంది కోసం క్వార్టర్లు నిర్మించారు. కానీ ప్రిన్సిపల్ క్వార్టర్‌లో ఉన్న దాఖలాలు లేవని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రిన్సిపల్ క్వార్టర్‌లో నివాసం ఉండక పోవడంతో విద్యార్థులు గాడి తప్పుతున్నారని అభిప్రాయపడుతున్నారు. సాయంత్రం ఐదు దాటితే ప్రిన్సిపల్ అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు ఇష్టానుసారం ప్రవర్తిస్తున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. చదువు సంగతి పక్కన పెడితే పిల్లలు చెడిపోయే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు.

పేద కుటుంబాలకు ఆర్థిక సాయం

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు

ప్రజాశక్తి -యంత్రాంగం

తగరపువలస : రోడ్డు ప్రమాదంలో కుడి కాలుకు తీవ్ర గాయాలైన భీమిలి మండలం, టి.నగరపాలెం గ్రామానికి చెందిన కుప్ప రమణ కుటుంబానికి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఆదివారం రూ.55 వేలు ఆర్థిక సాయం అందజేశారు. నిత్యావసర వస్తువులను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు వి.సతీష్, పి.రామారావు, రమేష్, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భీమునిపట్నం : జివిఎంసి మూడో వార్డు పరిధి కృష్ణాకాలనీలో నివాసముంటున్న పేద మహిళ ఎల్.సూర్యకాంతానికి స్థానిక టిడిపి నాయకులు జలగడుగుల మురళి సొంత నిధులతో సమకూర్చిన బియ్యం, పప్పులు, వంట నూనె తదితరాలను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, నాయకులు కె.గురుమూర్తి, పి.రామారావు, ఆర్.రమణ, వియ్యపు పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

జివిఎంసికి చెందిన క్లాప్ వాహనం ఢీకొని చిట్టివలస, కొత్తపేటకు చెందిన బవిరిశెట్టి రాంబాబు ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో బాధిత కుటుంబానికి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఆదివారం రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

అడవివరం సహకార పరపతి సంఘం మహాజన సభ

ప్రజాశక్తి-సింహాచలం: అడివరం సహకార పరపతి సంఘం మహాజనసభ ఆదివారం స్థానిక బృందావనం కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుల అనుమతితో పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ఫిక్సడ్ డిపాజిట్ పెంచిన వడ్డీరేట్లు వివరించారు. బడ్జెట్‌ను చదివి వినిపించారు. పండగ డివిడెంట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు కర్రి అప్పలస్వామి, ఉపాధ్యక్షులు బంటుపల్లి మహేష్, డైరెక్టర్లు కొలుసు గురునాథరావు, లండ రమణ, గేదెల మురళీకృష్ణ, కోరాడ ఈశ్వరరావు, పి.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

'యువశక్తి' సభను విజయవంతం చేయండి

ప్రజాశక్తి -యంత్రాంగం

ఆనందపురం 8: శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో ఈ నెల 12న జరగబోయే యువశక్తి బహిరంగ సభను విజయవంతం చేయాలని జనసేన జనరల్ సెక్రెటరీ చిలకం మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. భీమిలి నియోజకవర్గం స్థాయి సమావేశం ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్ ఆధ్వర్యాన ఆదివారం వెల్లంకి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వం దొంగ జీవోలతో ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శాకరి శ్రీనుబాబు, కృష్ణయ్య, పరిమి భువనేశ్వరి, తమ్మిన అప్పలరాజు, మజ్జి శ్రీను, తాడివాడ శివరామకృష్ణ, మీసాల నాగేశ్వరరావు, బాలు, చందల అప్పలరాజు, కుప్ప రామలక్ష్మి, దుక్క వెంకటరావు, డాక్టర్ పి.సన్యాసిరావు, బాలు, నాని, బి.గోవింద్, సురేష్, బంగారు నాయుడు, ఆల్తి రాజు, తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ : యువశక్తి సభను విజయవంతం చేయాలని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకా మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం భీమిలి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో 4, 5, 6, 7, 8, 9 వార్డు నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతకు ఉన్న సమస్యలను గుర్తించేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బివి.కృష్ణయ్య, శాఖర శ్రీనుబాబు, నాగోతి నాయుడు, పోతిన అనురాధ, దేవియాదవ్ పాల్గొన్నారు.

విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న ఏడువాక సన్యాసిరావు

ట్రోఫీ అందజేత

ప్రజాశక్తి - ఆరిలోవ : శ్రీలీలా సుందరయ్యనగర్ గణేష్ యూత్ ఆధ్వర్యాన ఆదివారం పోలీస్‌బ్యారెక్స్‌లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ట్రోఫీ అందజేశారు. తెలుగుదేశం పార్లమెంట్ కమిటీ కార్యదర్శి, శ్రీలీలాసుందరయ్యనగర్ గ్రామ అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు ట్రోఫీ, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ కాలేజ్ ప్రిన్సిపల్ లోలుగు మోహన్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

హిందీ పరీక్షల ఫీజు చెల్లించండి

ప్రజాశక్తి -భీమునిపట్నం : దక్షిణ భారత హిందీ ప్రచార సభ (చెన్నై) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11, 12 తేదీల్లో నిర్వహించే హయ్యర్ హిందీ పరీక్షలకు సంబంధించి ఈ నెల 10వ తేదీలోగా రూ.10 అపరాధ రుసుంతో ఫీజు చెల్లించాలని ఆదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షులు కెఎస్ఆర్ కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర భాష విశారద పూర్వార్ధ, రాష్ట్ర భాష విశారద ఉత్తరార్ధ, రాష్ట్ర భాష ప్రవీణ పూర్వార్ధ, రాష్ట్ర భాష ప్రవీణ ఉత్తరార్ధ పరీక్షలకు హాజరు కాగోరు విద్యార్థులు ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు.

ఇళ్ల స్థలాలకు వినతి

ప్రజాశక్తి -భీమునిపట్నం : తమకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ మధురవాడ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నగరంలో ఉన్న ఉత్తరాంధ్ర వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

పాత్రికేయులకు డైరీల పంపిణీ

ప్రజాశక్తి- తగరపువలస : హెచ్ఎన్ఎస్ సంస్థ అధినేత కెఎస్ఎన్.మూర్తి స్థానిక పాత్రికేయులకు 2023 ఏడాదికి సంబంధించి డైరీలు, పెన్నులు ఆదివారం అందజేశారు. ఇటీవలనే మూర్తి పలు గ్రామ సచివాలయాలకు అవసరమైన ఫ్యాన్లు, కుర్చీలు అందజేసినట్లు స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ బోని ఈశ్వర్ కుమార్ తెలిపారు.

జిప్సా కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -గాజువాక : జిప్సా కేలండర్, డైరీలను ఆదివారం ఆవిష్కరించారు. అచ్యుతాపురం బీచ్‌లో పిక్నిక్ ఏర్పాటుచేసి ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. గాజువాక నుంచి అన్ని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు హాజరయ్యారు.

నయన మనోహరంగా నృత్య ప్రదర్శన

ప్రజాశక్తి-సిరిపురం : ఆర్‌కె బీచ్ రోడ్డులోని అన్నమయ్య వేదికగా తారకేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యాన ఆదివారం శ్రీ సిద్దేంద్ర యోగి కళా నిలయం వ్యవస్థాపకులు ఎన్ఎన్వి సత్యభాను శిష్యులు వేదావేద్య ప్రహర్షిత నృత్య ప్రదర్శన చేశారు. అలరుబు కరియగ, శివ స్తుతి, తిల్లానా వంటి కీర్తనలకు వేదా, ప్రహర్షితలు చేసిన నృత్యాలు అలరించాయి. అనంతరం శాస్త్రీయ నృత్య పోషక్ ఉపాహార అవార్డులతో నృత్యకారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యుడు ఇంద్ర మోహన్ వర్మ, ఫౌండేషన్ ఎమ్‌డి స్వామి జ్ఞాన ప్రభ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విజ్ఞాన విహార విన్యాసాలు

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం గుడిలోవ విజ్ఞాన్ విహార్ పాఠశాల 43వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులు ప్రదర్శించిన పలు విన్యాసాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన మోటార్ సైకిల్ విన్యాసాలు, ఫైర్ జంపింగ్, ట్యూబ్ లైట్లు, పిరమిడ్స్ విన్యాసాలు చూపరులను అబ్బురపరిచాయి. అనంతరం జరిగిన వార్షికోత్సవ సభలో నోవస్ కన్స్ట్రక్షన్ మేనేజింగ్ పార్టనర్ ధర్మేంద్ర వరదా, విజయనగరం డిఆర్‌ఒ ఎం.గణపతిరావు, వ్యాపారవేత్త జి.సుభాష్‌చంద్రబోస్, విద్యావేత్త ఎ.వేణుగోపాలనాయుడు, పాఠశాల ప్రిన్సిపల్ పీవీ నారాయణరావు, పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న సన్నిధిలో ప్రముఖులు

సింహాచలం: సింహాద్రి అప్పన్నను ఆదివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి బి.కృష్ణమోహన్ దంపతులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ సూపరింటెండెంట్ పిల్ల శ్రీనివాసరావు, పిఆర్‌ఒ నాయుడు స్వాగతం పలికారు. ఈ దంపతులు ముందుగా కప్ప స్తంభాన్ని ఆలింగం చేసుకున్నారు. బేడా మండపం చుట్టూ ప్రదక్షిణం చేసి స్వామి అంతరాలయంలోనూ గోదాదేవి సన్నిధిలను గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆస్థాన మండపంలో అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించగా అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు.

మధురవాడ : రుషికొండలోని శ్రీమహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఏపీ హైకోర్టు జడ్జి కృష్ణమోహన్ దంపతులు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణ్ని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ పురోహితులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు అందించారు.

సింహాచలం: సింహాద్రి అప్పన్నను ఆదివారం రాత్రి ఏపీ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి దంపతులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఇన్‌స్పెక్టర్ సిరిపురం కనకరాజు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. ఈ దంపతులు ముందుగా కప్ప స్తంబాన్ని ఆ లింగం చేసుకొని, బేడా మండపం చుట్టూ ప్రదక్షిణం చేశారు. స్వామి అంతరాలయంలోనూ, గోదాదేవి సన్నిధిలోను గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆస్థాన మండపంలో అర్చకులు ఆశీర్వదించగా ఇన్‌స్పెక్టర్ కనకరాజు స్వామివారి తీర్థప్రసాదాల్ని అందించారు.

ఒక్రిడ్జ్‌లో క్రీడా దినోత్సవం

ప్రజాశక్తి- తగరపువలస : స్థానిక ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నార్ట్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ ఇండియా రీజియన్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టోఫర్ షార్ట్ ముఖ్య అతిథిగా పాల్గొని బెలూన్లు ఎగురవేసి క్రీడా దినోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఆరోగ్యానికి, శారీరక దారుఢ్యానికి ఎంతగానో దోహద పడతాయన్నారు. కళాశాల ప్రిన్సిపల్ శైలా భమిడిపాటి మాట్లాడుతూ, క్రీడల ద్వారా క్రీడా స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు అలవడతాయని తెలిపారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు

క్రీడా పోటీలు ఉత్సాహ పూరితంగా జరిగాయి. హులా హూప్ రైలు, కార్డ్ పాస్, పరుగు తదితర పోటీలు జరిగాయి.

వైసిపి భూ దోపిడీపై విచారణ జరపాలి : బండారు

ప్రజాశక్తి-పెందుర్తి : వైసిపి నాయకులు భూ దోపిడీపై కలెక్టర్ సమగ్ర విచారణ జరపాలని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి కోరారు. జుత్తాడ గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముదపాక, జెర్రిపోతులపాలెంలో వైసిపి నాయకులు బినామీ పేర్లతో భూ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయం అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఈ అక్రమాలపై చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్డి నారాయణరావు, తారకదేవుడు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-పెందుర్తి : జివిఎంసి 94వ వార్డు పరిధి వేపగుంట బీసీ కాలనీలో జీబిఆర్ యంగ్ స్టార్ అసోసియేషన్ ఆధ్వర్యాన మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. జీబిఆర్ జ్ఞాపకార్థం ఏటా యంగ్ స్టార్ అసోసియేషన్ రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. రక్తదానం చేయడం వల్ల మరొక ప్రాణాన్ని కాపాడుగలుగుతామని చెప్పారు. యువత ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముత్యాలునాయుడు, టిడిపి నాయకులు మామిడి కిరణ్, సూరిబాబు, దివాకర్ పాల్గొన్నారు.

మార్కెట్ మూతపై వ్యాపారుల ఆగ్రహం

ప్రజాశక్తి -కంచరపాలెం : దశాబ్దాలుగా ఇక్కడే కూరగాయలు, చేపలు అమ్ముకుంటున్న తమపై గవర కంచరపాలెం గ్రామ అభ్యుదయ సంఘం నాయకులు కక్ష కట్టి మార్కెట్‌ను ఖాళీ చేసే ప్రయత్నం చేయడం దుర్మార్గమని అక్కడి వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం రాత్రి మార్కెట్‌కు తాళాలు వేసి వ్యాపారాలు జరగకుండా ఇసుక అడ్డుగా వేయడంతో చిరు వ్యాపారులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ, ఏ సంబంధమూ లేని గవర కంచరపాలెం గ్రామ అభ్యుదయ సంఘానికి 70 ఏళ్లుగా అద్దె, కరెంటు బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. కంచరపాలెం మెట్టుపై స్థలాన్ని ఆక్రమించిన గవరకంచరపాలెం గ్రామ అభ్యుదయ సంఘం దశాబ్దాల కాలంగా వ్యాపారులను దోచుకోవడమే కాకుండా, ఈ స్థలంలో భారీ భవనాన్ని నిర్మించి తమనే తరిమేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆర్‌డిఒ, కలెక్టర్‌ను, న్యాయ స్థానాన్ని ఆశ్రయించామని చెప్పారు. కోర్టులో స్టే ఆర్డర్ ఉన్నప్పటికీ నిర్మాణాలు ఆపకుండా తమ వ్యాపారాలను అడ్డుకోవడం అన్యాయం అన్నారు. రాజకీయ అండతో రెండేళ్లుగా తమ వ్యాపారాలు సాగనివ్వకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆదివారం మార్కెట్ నిలిచిపోవడంతో ఇక్కడ ఉన్న 142 దుకాణాల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. మార్కెట్ తాళాలు వేసి ఇసుక అడ్డుగా వేయడంతో ఒక్కొక్కరు అమ్మకానికి తెచ్చిన రూ.10 వేల చేపలు, కూరగాయలు నష్టపోయామన్నారు. తమను వ్యాపారం చేయనివ్వకపోతే ఇకపై సహించేది లేదని, ఆందోళన ఉధృతం చేస్తామని వ్యాపారులు హెచ్చరించారు. ఉన్నతాధికారులు, ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. విషయం తెలుసుకున్న డిసిపి-2 ఆనందరెడ్డి, ఏసిపి నరసింహమూర్తి, సిఐ, ఎస్ఐలు ఇరు వర్గాలతో మాట్లాడారు.

ఆందోళన చేస్తున్న వ్యాపారులు

51వ వార్డులో జన జాగృతి పాదయాత్ర

ప్రజాశక్తి -మాధవధార, కంచరపాలెం : బడుగు బలహీన వర్గాల జన జాగృతి పాదయాత్రలో భాగంగా ఇంటింటా నేనుంటా కార్యక్రమం ద్వారా ఉత్తరాంధ్ర బిసి నాయకులు సనపల లక్ష్మీనరసింహ 51వ వార్డులోని అంబేద్కర్ కాలనీ, చిట్టిబాబు కాలనీ, మహత్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజల సమస్యలనడిగి తెలుసుకున్నారు. నిత్యం దోమలతో ఇబ్బందులు పడుతున్నామని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో వీధిలైట్లు లేక గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నామని వివరించారు. ఈ సందర్భంగా సనపల లక్ష్మీనరసింహ మాట్లాడుతూ, ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలో ఈ ప్రాంతంలో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తానని చెప్పారు. ఉత్తర నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. ఉత్తర నియోజకవర్గంలో ఇంటింటా నేనుంటా కార్యక్రమం ద్వారా 17 వార్డుల ప్రజలను కలిసి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో 51వ వార్డు అధ్యక్షులు త్రినాథ్, 46వ వార్డు అధ్యక్షులు కాశి తదితరులు పాల్గొన్నారు.

గృహ సారథులను నియమించాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : జెసిఎస్ మండల ఇన్‌ఛార్జులు, గృహసారథుల నియామకం తొందరగా పూర్తిచేయాలని పాడేరు నియోజకవర్గ వైసిపి పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు చెప్పారు. పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మితో చొక్కాకుల వెంకటరావు పాడేరు ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం సమావేశమయ్యారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన సూచనల మేరకు నియామకం తొందరగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ టి.నర్సింగరావు పాల్గొన్నారు.

బిటి రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 14వ వార్డు పరిధి ఎఎస్ఆర్ నగర్, బిఎస్ లే-అవుట్‌లో రూ.37.83 లక్షలతో బిటి రోడ్ల నిర్మాణ పనులకు వార్డు కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్ రాజు ఆధ్వర్యాన నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె రాజు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, ఎఇ శ్రీరామ్మూర్తి, కిరణ్‌రాజు, నీలి రవి, సెక్యూరిటీ శ్రీను, ప్రవీణ్‌వర్మ, ఆదిరెడ్డి అప్పారావు, ధనరాజు, ఎం.సునీల్, కె.చిన్నా, కాలనీ అసోసియేషన్ పెద్దలు పిఆర్‌కె రాజు, రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ అనీల్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న కిరణ్

రక్తదానంపై అవగాహన

ప్రజాశక్తి-విశాఖపట్నం : రక్తదానంపై అవగాహన కల్పిస్తూ ఢిల్లీకి చెందిన వర్మ కిరణ్ భారత దేశంలో చేపట్టిన పాదయాత్ర 21000 కిలోమీటర్లకు చేరింది. ఈ మేరకు ఆదివారం ఆర్‌కె.బీచ్‌లో ఆయన రక్తదానంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాల్సిన అవశ్యకతను ప్రజలకు వివరించారు. కిరణ్ వైజాగ్ వచ్చిన సందర్భంగా విశాఖపట్నం బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షులు రాజకుమారి, క్లబ్ సభ్యులు అంకిత్, విజయభాస్కర్, అశోక్ సన్మానించారు.

హెచ్‌బి కాలనీలో నేత్ర వైద్యశిబిరం

ప్రజాశక్తి -గాజువాక : జీవిఎంసీ 76వ వార్డు పరిధి హెచ్‌బి కాలనీలో వైసిపి నాయకులు రమణ ఆధ్వర్యాన ఆదివారం ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. కిమ్స్ ఐకాన్ హాస్పిటల్ వైద్యులు కంటి పరీక్షలు చేశారు. 250మందికి పరీక్షలు చేయగా, 55 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు.

ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి- ములగాడ : ఆర్‌కె.పురం హెచ్‌పి పెట్రోల్ బంద్ వద్ద ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద టిడిపి ఆధ్వర్యాన నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలను ఆదివారం నిర్వహించారు. విశాఖ పార్లమెంట్ టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి నక్క లక్ష్మణరావు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 150 మంది కార్మికులకు అల్పాహారం, 70 మందికి ప్యాంటు, షర్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి నాయకులు కె.ఆది, కాకి పోలిరెడ్డి, మజ్జి సోమేష్, జయశంకర్, చింతలపూడి సత్యనారాయణ, భీమ, కోన శేఖర్, బాలకృష్ణ, ఉరుకూటి మహేష్, రంజాన్ ప్రసాద్, పోత్తిబత్తుల నర్సింగ్, ఉరుకూటి హరియాదవ్, తారక్, చెల్లుబోయిన శ్రీను పాల్గొన్నారు.

కంచి పీఠాధిపతి పర్యటన

ప్రజాశక్తి-సీతమ్మధార : రాష్ట్రంలో కంచి పీఠాధిపతి పర్యటన శుభదాయకమని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. శంకరమఠంలో ఆదివారం కంచి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతిని కలిసిన అనంతరం సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడారు. చాతుర్మాసం సందర్భంగా రాష్ట్రంలో విజయేంద్ర సరస్వతి చేస్తున్న పర్యటన ఆధ్యాత్మిక చింతనను పెంచిందని తెలిపారు. సింహాచలం సందర్శన సందర్భంగా కంచి పీఠాధిపతికి ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లూ చేశామన్నారు. ఈ నెల 26న భీమిలిలో శంకర విజయేంద్ర సరస్వతి మహా కుంభ యాగంలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండేలా ఆశీర్వచనం చేయాలని విజయేంద్ర సరస్వతిని కోరానన్నారు. అంతకు ముందు శంకరమఠంలో సుబ్బారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. గోశాలను సందర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంతకృష్ణ ప్రసాద్, వైసిపి జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కెకె.రాజు తదితరులు పాల్గొన్నారు.

విజెఎఫ్ క్రీడా సంబరాలు ఆదర్శనీయం

ప్రజాశక్తి-సీతమ్మధార : వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యాన నిర్వహిస్తున్న క్రీడా సంబరాలు దేశవ్యాప్తంగా ఇతర ప్రాంతాల జర్నలిస్టులకు ఆదర్శనీయముగా నిలుస్తాయని బిజెపి రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు కొనియాడారు. విజెఎఫ్, సిఎంఆర్ ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా ఆదివారం నిర్వహించిన సెమీ ఫైనల్ మ్యాచ్‌కు జివిఎల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నిరంతరం సమాజానికి సేవలందించే జర్నలిస్టులకు ఆట విడుపు అవసరమన్నారు. ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ, సభ్యుల సంక్షేమానికి వైజాగ్ జర్నలిస్టుల ఫోరం చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. జాతీయ జర్నలిస్టుల క్రీడలకు విశాఖ వేదిక కావాలని ఆకాంక్షించారు. ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ, సభ్యుల సంక్షేమ కార్యక్రమాలను, క్రీడా పోటీల నిర్వహణ అంశాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర, ఏపీ పవర్ డిప్లొమా ఇంజినీర్స్ రాష్ట్ర అధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి, కాయల సూరారెడ్డి, వర్మ, దాడి రవికుమార్, ఆర్.నాగరాజుపట్నాయక్, ఉమాశంకరబాబు, ఇరోతి ఈశ్వరరావు, గిరిబాబు, పి.వరలక్ష్మి, ఎమ్మెస్సార్ ప్రసాద్, శేఖర్ మంత్రి పాల్గొన్నారు.

ప్రజల ఆదరాభిమానాలతో ముందుకు...

తక్కువ ధరకే వాహనాలు
పద్మ పూజిత వీల్స్ మార్ట్ అధినేత బసవరాజు

ప్రజాశక్తి-సీతమ్మధార : ప్రజల ఆదరాభిమానాలతో ముందుకు సాగుతున్నామని పద్మ పూజిత వీల్స్ మార్ట్ అధినేత బసవరాజు తెలిపారు. నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా సంస్థ అభివృద్ధిపై ప్రజాశక్తితో పంచుకున్న వివరాలు ఆయన మాటల్లోనే....

'ప్రస్తుతం సగటు మనిషికి ద్విచక్ర వాహనం ఎంతో అవసరం పడుతోంది. అటువంటి వారి కోసం తక్కువ ధరతో నాణ్యమైన వాహనాలను పద్మ పూజిత వీల్స్ మార్ట్ సంస్థ అందిస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఆటో ఫైనాన్స్‌తో వాహనాలను అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతోంది. ద్విచక్ర వాహనాలను అందించడంలో అగ్రగామిగా నిలిచిన సంస్థ ప్రస్తుతం ఫోర్ వీలర్స్‌ను కూడా ప్రజలకు అందిస్తోంది. సంస్థ ఇటీవల ఆటోనగర్‌లో కార్ల కోసం వీల్స్ మార్ట్ షోరూమ్ ప్రారంభించింది. ప్రజల ఆదరణ, సంస్థ సిబ్బంది కృషితో సంస్థ దూసుకుపోతుంది.

వీల్స్ మార్ట్ పద్మ పూజిత ఆటో ఫైనాన్స్ ద్వారా వచ్చే లాభంలో సంస్థ సిబ్బంది పిల్లల చదువుకు, ఇతర సేవా కార్యక్రమాలకు 40 శాతం ఖర్చు చేస్తోంది. ఏటా పిల్లల స్కాలర్‌షిప్ కింద సుమారు రూ.10 లక్షలు ఖర్చు చేస్తోంది. ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తోంది. కరోనా కాలంలో సంస్థ సిబ్బందికి నిత్యావసర వస్తువులను, వారికి అవసరమైన సహకారం అందించింది. సంస్థలో సుమారు 2500 మంది వరకు ఉపాధి పొందుతున్నారు. ఇటీవల దొండపర్తిలో నూతన షో రూమ్ ద్వారా సంస్థలో వాహనాలు కొనుగోలు చేసిన ప్రతిఒక్కరూ లబ్ధిపొందేలా ప్రయత్నిస్తున్నారు. ఏటా దసరా, సంక్రాంతికి వీల్స్‌మార్ట్‌లో బండి కొనుగోలు చేసిన వారికి బహుమతులను అందజేస్తున్నారు.

పద్మపూజిత వీల్స్ మార్ట్ షోరూమ్

80 మందికి స్కాలర్‌షిప్

పద్మ పూజిత వీల్స్ మార్ట్, ఆటో ఫైనాన్స్‌లో పనిచేస్తున్న సిబ్బంది పిల్లలు 80 మందికి ఏటా స్కాలర్‌షిప్ అందిస్తున్నాం. సంస్థను ప్రారంభించి రెండు దశాబ్దాలు గడిచింది. అయినా ప్రజల ఆదరణ మరువలేనిది. సంస్థ అభివృద్ధిలో ప్రజలకు ఏదో విధంగా లబ్ధిచేకూరాల ఏటా పలు రూపాల్లో బహుమతులు అందిస్తున్నాం. పద్మ పూజిత ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. ఈ సంక్రాంతికి వెహికల్ కొనుగోలు చేసే ప్రతి ఒక్కరికీ బహుమతి ఇస్తున్నాం. సంస్థ అభివృద్ధికి సహకరించిన ప్రజలకు, కస్టమర్లకు శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు.

బసవరాజు
పద్మ పూజిత వీల్స్ మార్ట్ అధినేత

108 ఉద్యోగుల సమ్మెకు సిఐటియు మద్దతు

ప్రజాశక్తి- అనకాపల్లి

2019 ఎన్నికలకు ముందు 108 ఉద్యోగులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ఈనెల 14 నుంచి చేపట్టనున్న సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.శంకర్ రావు, జి.కోటేశ్వరరావు తెలిపారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆదివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 108 ఉద్యోగులను మధ్య దళారీ వ్యవస్థ లేకుండా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పద్ధతిలో నేరుగా తీసుకుంటామని ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. తన తండ్రి రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన 108 సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తామని హామీ నేటికీ నెరవేరలేదన్నారు. అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు పూర్తవుతున్నా వారిని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్‌లో కలపలేదన్నారు. అరబిందో సంస్థకు 108 అప్పగించడంతో కార్మికుల సమస్యలు మరింత తీవ్రతరమయ్యాయని పేర్కొన్నారు. ప్రతినెల జీతాలు చెల్లించడం లేదన్నారు. వేధింపులతో పాటు వందమంది కార్మికులను తొలగించడం అన్యాయమన్నారు. 108 వాహనాల్లో మందులు అందుబాటులో లేవని, లక్ష కిలోమీటర్లకు పైగా తిరిగిన టైర్లనే వినియోగించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. అత్యవసర సర్వీసు అయిన 108 వాహనాలకు తక్కువ ఆయిల్ వినియోగించాలని వేధిస్తున్నారన్నారు. అంబులెన్సులు ప్రమాదానికి గురైతే సిబ్బంది పైన ఆ ఖర్చు వేయడం దారుణమన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి పనిచేస్తున్న సిబ్బందికి చెల్లిస్తున్న అరకొర జీతాలు చాలక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీమా సదుపాయం లేదని, వాహనాలకు ఫిట్నెస్ లేదని, సరిపడా సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోరుతూ 108 ఉద్యోగులు సమ్మెబాట పట్టారని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

మాట్లాడుతున్న సిఐటియు నేత కోటేశ్వరరావు, చిత్రంలో శంకర్

ఆందోళనలో పాల్గొన్న 8 గ్రామాల నేవీ నిర్వాసితులు

70వ రోజుకు నేవీ నిర్వాసితుల ఆందోళన

ప్రజాశక్తి-రాంబిల్లి

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎన్ఎఓబి ఎనిమిది గ్రామాలకు చెందిన నిర్వాసితులు వాడనర్సాపురం సమీపంలో నేవీ గేటు ముందు చేస్తున్న ఆందోళన ఆదివారం నాటికి 70వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వాసిత జెఎసి నాయకులు మాట్లాడుతూ గతంలో అధికారులు ఇచ్చిన హామీలను, తమతో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెండు నెలలకు పైగా ఉపాధి లేక అనేకమైన ఇబ్బందులు పడుతున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా స్పందించి పెండింగ్ ప్యాకేజీలు చెల్లించాలని, జెట్టీ నిర్మాణం చేపట్టాలని, అప్పటి వరకు ఆధార్ ఆధారంగా నేవీ గేట్ నుండి చేపల వేటకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో 8 గ్రామాలు నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉత్తరాంధ్ర చర్చా వేదిక నాయకులు

ఎన్నికల్లోపు విశాఖను రాజధానిగా ప్రకటించకుంటే

మంత్రి అమర్‌నాథ్ రాజకీయ సన్యాసం చేస్తారా?

- ఉత్తరాంధ్ర చర్చా వేదిక

ప్రజాశక్తి-అనకాపల్లి

రానున్న సార్వత్రిక ఎన్నికల లోపు విశాఖను పరిపాలన రాజధానిగా ప్రకటించకుంటే రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ రాజకీయ సన్యాసం చేస్తారా? అని ఉత్తరాంధ్ర చర్చ వేదిక నాయకులు ప్రశ్నించారు. స్థానిక సంస్థ కార్యాలయంలో ఆదివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ విశాఖలోని దసపల్లా హోటల్లో ఈనెల 7న మాజీమంత్రి, ఉత్తరాంధ్ర చర్చ వేదిక వ్యవస్థాపకులు కొణతాల రామకృష్ణ విలేకరుల సమావేశంలో ఉత్తరాంధ్ర సమస్యలపైనా, ఉత్తరాంధ్ర వెనుకబాటుతనంపైనా మాట్లాడారని తెలిపారు. ఇది జరిగిన గంటకే మంత్రి అమర్నాథ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రామకృష్ణపై దిగజారుడు వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. డార్క్ రూమ్‌లో ఉన్న అమర్నాథను తీసుకొచ్చి వైసిపిలో చేర్పించిది తమ నాయకుడు కొణతాల రామకృష్ణ అన్న విషయాన్ని అమర్నాథ్ గుర్తుంచుకోవాలని హితవుపలికారు. నేడు మంత్రి అయ్యారంటే అది కొణతాల చలవేనన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ కొణతాల నిలబడితే మంత్రి అమర్నాథ్‌కు రోడ్డు మీద తిరిగే అవకాశం ఉండదని తెలుసుకోవాలన్నారు. ఉత్తరాంధ్ర చర్చ వేదిక అమర్నాథ్ మంత్రి కాక ముందు నుంచే ప్రజా సమస్యలపై పోరాడుతున్న విషయాన్ని గ్రహించాలన్నారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు శిరసపల్లి ఆదిబాబు, మడగల శ్రీనివాసరావు, పీల నాగ శ్రీను, మాజీ ఎంపిటీసీ సభ్యుడు దాడి నాగరాజు, నూకాంబిక ఆలయ మాజీ చైర్మన్ పిళ్ల కొండయ్య నాయుడు, బుద్ధ రాజేష్, కర్రి సత్యనారాయణ, కె సందీప్ పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డుపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి-అనకాపల్లి

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం సరికాదని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ అన్నారు. మండలంలోని మామిడిపాలెం గ్రామంలోని ఆలయం వద్ద ఆదివారం సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కార్మిక సంక్షేమ బోర్డును పటిష్టం చేసి ప్రభుత్వ అవసరాలకు వాడుకున్న సొమ్మును తిరిగి జమ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా పీలా వెంకటరావు, అధ్యక్ష కార్యదర్శులుగా భూపాలం మహాలక్ష్మి నాయుడు, దిమిలి శ్రీను, కోశాధికారిగా ఆళ్ల అప్పారావు, ఉపాధ్యక్షులుగా కరణం సత్తిబాబు, సహాయ కార్యదర్శిగా ఈగల రమణ, మరో ఆరుగురు సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పీలా రాము, మిర్తిపాటి కాశీ అప్పారావు పాల్గొన్నారు.

బ్రాండిక్స్ ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

విద్యార్థులకు కళ్లద్దాలు తొడుగుతున్న బ్రాండిక్స్ ఇండియా పార్టనర్ దొరస్వామి

ప్రజాశక్తి-అచ్యుతాపురం

బ్రాండిక్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 98వ ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 440 మంది కంటి రోగులు హాజరయ్యారు. వారిలో 410 మందికి పరీక్షలు చేశారు. పదిమంది చిన్నారులు కూడా వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. సాధారణ చికిత్సలతో పాటుగా 38 మందికి ఉచిత కంటి అద్దాలను బ్రాండిక్స్ ఇండియా పార్ట్నర్ పి దొరస్వామి చేతుల మీదుగా అందజేశారు. 120 మందికి మందులు పంపిణీ చేశారు. 19 మందికి క్యాటరాక్ట్ సర్జరీ చేయాలని సిఫార్సు చేశారు. విశాఖ శంకర్ ఫౌండేషన్ వైద్యులు కంటి రోగులను పరీక్షించారు. శిబిరానికి వచ్చేసిన రోగులకు మజ్జిగ ఫలహారాలు భోజనం సదుపాయాన్ని కల్పించారు. ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా పార్టనర్ దొరస్వామి వైద్య శిబిరం ఏర్పాట్లను పరిశీలించారు. శిబిరానికి తరలివచ్చిన కంటి రోగులతో మమేకమై వారితో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శిబిరం వద్ద ఏర్పాటుచేసిన సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు చెప్పారు. ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఘనంగా 'కైట్స్' 12వ వార్షికోత్సవం

మాట్లాడుతున్న సిఐ మురళీరావు, వేదికపై కళాశాల యాజమాన్య ప్రతినిధులు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

స్థానిక కైట్స్ కళాశాల 12వ వార్షికోత్సవం ఆదివారం కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. విద్యార్థులు కేరింతలతో కళాశాల ప్రాంగణం హోరెత్తిపోయింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐ మురళీరావు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై ఎటువంటి నేర చరిత కలిగిన ఫిర్యాదులున్నా విద్యార్థుల జీవితాలకు నష్టం వాటిల్లుతుందని చెప్పారు. ఉద్యోగ, ఉపాధి విదేశీ ప్రయాణాలు వంటివి సందర్భాల్లో జరిగే ఎంక్వైరీలో వారిపై ఎటువంటి క్రిమినల్ కేసులు ఉన్నా సమస్యగా మారుతుందని చెప్పారు. శ్రద్ధగా చదువుకొని జీవితంలో మంచి స్థానంలో స్థిరపడాలన్నారు. ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. అయితే ఆధునిక సాంకేతికతను దుర్వినియోగపరుస్తూ చెడు అలవాట్లకు బానిసలు కావద్దని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సన్యాసినాయుడు, కళాశాల కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, ప్రిన్సిపాల్ ఆడారి అప్పలనాయుడు, జూనియర్ కాలేజ్ చైర్మన్ రెడ్డి గణేశ్, డైరెక్టర్ ఆడారి సన్యాసిరావు, అడిగర్ల శంకరరావు, విల్లూరి ప్రసాద్, సరిసా నాగేశ్వరరావు, కాలేజ్ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సీతంపేట రెవెన్యూలో రీ వెరిఫికేషన్

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని సీతంపేట రెవెన్యూ పరిధిలో ఇటీవలే నిర్వహించిన రీ సర్వేలో మార్పులు చేర్పులు అంశంపై ఆదివారం ఆ గ్రామంలోని రామ మందిరంలో మండల తహశీల్దార్ ఎం.లక్ష్మి, ఆర్ఐ వై.శ్రీనివాసరావు, వీఆర్వోల ఆధ్వర్యంలో రీ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి భూ హక్కు పట్టాదారుడు ఆధ్వర్యంలో వెరిఫికేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. సర్వేలో ఏమైనా మార్పులు జరిగిన, భూ హక్కుదారుడు ఈ కార్యక్రమంలో తెలియజేయవచ్చని తహశీల్దారు తెలిపారు.

అథ్లెటిక్స్‌లో పాల్గొన్న ఆదిరెడ్డి చినకన్నబాబు

రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్‌లో ఆదిరెడ్డికి పతకాలు

ప్రజాశక్తి- దేవరాపల్లి

40వ రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో దేవరాపల్లి మండలం కాశీపురం గ్రామానికి చెందిన ఆదిరెడ్డి చినకన్నబాబు నాలుగు పతకాలు సాధించారు. గుంటూరులో ఈ నెల 5, 6, 7 తేదీలలో జరిగిన ఈ పోటీలలో హైజంప్‌లో గోల్డ్ మెడల్, వాకింగ్ 5 కిలోమీటర్లలో సిల్వర్ మెడల్, 100మీటర్ల రన్నింగ్‌లో సిల్వర్, 100మీటర్ ర్యాలీలో బంగారు పతకాలను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా చినకన్నబాబుకు పలువురు అభినందనలు తెలిపారు.

రసవత్తరంగా బాస్కెట్ బాల్ సెమీ ఫైనల్స్

ప్రజాశక్తి -అనకాపల్లి

స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో అంతర్ జిల్లాల కళాశాలల బాస్కెట్‌బాల్ పోటీల్లో భాగంగా ఆదివారం సెమీ ఫైనల్స్ జరిగాయి. బాలికల విభాగంలో విశాఖ, కృష్ణ, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాల జట్లు, బాలుర విభాగంలో చిత్తూరు, తూర్పు పశ్చిమగోదావరి, కృష్ణ జిల్లాల జట్లు తలపడ్డాయి. ఈ పోటీల్లో బాలికల విభాగంలో కృష్ణ, విశాఖపట్నం జిల్లాల జట్లు ఫైనల్స్‌కు చేరాయి. బాలుర విభాగంలో ఫైనల్స్ తేలాల్సి ఉంది. ఈ పోటీలను కళాశాల కరస్పాండెంట్ దాడి శ్రీనివాసరావు ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంబాబు, ఫిజికల్ డైరెక్టర్స్ డాక్టర్ స్వామినాయుడు, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ నాయుడు, వివిధ జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

సెమీ ఫైనల్స్‌లో ఆడిన జట్టు సభ్యులు

రికార్డులను పరిశీలిస్తున్న ఐసిడిఎస్ సిడిపిఒ మంగతాయారు

మెనూ సక్రమంగా అమలు చేయాలి

ప్రజాశక్తి- కె.కోటపాడు

అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం ప్రకటించిన మెనూ సక్రమంగా అమలు చేయాలని ఐసిడిఎస్ సిడిపిఒ మంగతాయారు అన్నారు. మండలంలోని చౌడువాడ శివారు పాచిలవానిపాలెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆదివారం ఆమె సందర్శించారు. కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. కేంద్రంలో ప్రభుత్వం అందజేసిన వివిధ రకాల పౌష్టికాహారం స్టాకును పరిశీలించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణులకు, బాలింతలకు, కిశోర బాలికలకు ఇస్తున్న వాటిని వారికి సక్రమంగా అందజేయాలని కోరారు. కేంద్రాల్లో చిన్నారుల హాజరు శాతం పెంచడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కళ్యాణి, అంగన్వాడీ కార్యకర్త ఎస్.అప్పలనరస, ఆయా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనసేన నాయకులు రాజు

'యువ శక్తి'కి తరలిరండి

ప్రజాశక్తి-వడ్డాది

శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో ఈ నెల 12న జరగనున్న యువ శక్తి కార్యక్రమానికి జనసేన పార్టీ నేతలు, యువకులు కార్యకర్తలు తరలి రావాలని ఆ పార్టీ చోడవరం నియోజకవర్గం ఇన్చార్జి పివిఎస్.రాజు పిలిపినిచ్చారు. వడ్డాది గ్రామంలో ఆదివారం జరిగిన నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలోని అన్ని గ్రామాల నుండి సమీక్షించాలని సూచించారు. ముఖ్యఅతిథిగా ప్రచారకర్తగా పార్టీచే నియమించబడిన చింత సురేష్‌బాబు హాజరయ్యారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు యడ్ల రామ్మూర్తి, తంపాల రమేష్ నాయుడు, దొండా సాయి, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

బీమా డబ్బులు అందజేస్తున్న సర్పంచ్ నూకాలమ్మ తదితరులు

మృతుని కుటుంబానికి బీమా అందజేత

ప్రజాశక్తి - చోడవరం

మృతుని కుటుంబానికి వైఎస్ఆర్ బీమా కింద మంజూరైన నగదును ఆదివారం స్థానిక సర్పంచ్ బండి నూకాలమ్మ శ్రీను, వార్డు సభ్యులు ఒరుగంటి నాగమణి నెహ్రూ చేతుల మీదుగా అందజేశారు. స్థానిక ఇందిరా కాలనీకి చెందిన ఏలక గంగరాజు ఇటీవల మతి చెందాడు. ఆ కుటుంబానికి వైయస్సార్ బీమా కింద లక్ష రూపాయలు స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మంజూరు చేయించారు. ఇందులో ముందుగా రూ.10వేలు దహన ఖర్చుల నిమిత్తం ఆదివారం అందజేశారు. మిగతా రూ.90వేలు బ్యాంక్ అకౌంట్లో జమవుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం-3 కన్వీనర్ ఒరుగంటి నెహ్రూబాబు, సిద్దాబత్తుల వాసు, ఎంపిటిసి పొట్నూరు అరుణ, వార్డు మెంబర్ పొట్నూరు అప్పారావు, వైసిపి నాయకులు చినం నాగరాజు, నర్సింగరావు పాల్గొన్నారు.

'లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ పథకాలు'

మహిళలకు కరపత్రాలు ఇస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్

ప్రజాశక్తి-కశింకోట

సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు నేరుగా అందించేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టినట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ అన్నారు. మండలంలోని ఏనుగు తుని, చిన్న ఏనుగుతుని గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. అర్హత గలవారికి ప్రభుత్వ పథకాల అందుతున్నాయా? లేదా? అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏనుగు తునిలో కళ్యాణ మండపం నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కశింకోట, అనకాపల్లి ఎంపిపిలు కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, గొర్లి సూరిబాబు, జెడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, వైస్ ఎంపిపి నమ్మి మీనా గణేష్, వైసిపి నాయకులు మళ్ళ బుల్లి బాబు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, మలసాల కిషోర్, పలకా రవి, ఏనుగు తుని సర్పంచ్ నాగమణి, అందే రమణ పాల్గొన్నారు.

కె.కోటపాడు : వైసిపి ప్రభుత్వ హయాంలోనే శివారు గ్రామాలు అభివృద్ధి చెందు తున్నాయని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. ఆదివారం చౌడువాడ శివారు పాచిలవానిపాలెం, బంటువాని కల్లాలులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.19 లక్షలతో నిర్మించిన పదివేల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంకును ప్రారంభించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5 లక్షలు, సిసి రోడ్లకు రూ.24.78 లక్షలు, కాలువలకు రూ.3.84 లక్షలు కేటాయించారు. నాడు నేడు పథకం కింద పాఠశాల ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని చెప్పారు. శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి జగన్మోహన్, వైస్ ఎంపిపి రొంగలి సూర్యనారాయణ, ఎంపిడిఓ కె.శచీదేవి, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వైసిపి పాలనకు నూకలు చెల్లనున్నాయి

టిడిపి నాయకులు పివిజి, పైలా

కార్యక్రమంలో పాల్గొన్న పివిజి.కుమార్, పైలా ప్రసాదరావు, టిడిపి కార్యకర్తలు

ప్రజాశక్తి- దేవరాపల్లి

రాష్ట్రంలో వైసిపి పాలనకు నూకలు చల్లే రోజులు దగ్గరపడ్డాయని టిడిపి మాడుగుల నియోజకవర్గం ఇన్చార్జి పివిజి.కుమార్, నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. మండలంలోని గజపతినగరం, వడ్రపాలెం గ్రామాల్లో శనివారం రాత్రి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించారు. వడ్రపాలెం గ్రామంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం గ్రామాల్లో కనీస మౌలిక వసతులను కల్పించలేని దుస్థితిలో ఉందన్నారు. మంత్రి బూడి ముత్యాలనాయుడు గ్రామంలో స్టేజి, కమ్యూనిటీ హాలు నిర్మిస్తానని గత ఎన్నికల ముందు హామీ ఇచ్చి నేటికీ నెరవేర్చలేదన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే వాటిని నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రికి ప్యాకేజీలు కుదరకే వైద్య కళాశాల తరలింపు

అనకాపల్లి : రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు ప్యాకేజీలు కుదరకపోవడం వల్లే వైద్య కళాశాలను నర్సీపట్నానికి తరలించారని మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. మండలంలోని బట్లపూడి, రాయుడుపేట గ్రామాల్లో ఆదివారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి అధికారంలోకి వస్తే క్రిస్మస్, సంక్రాంతి, రంజాన్ పండగలకు చంద్రన్న కానుకలు వంటి 129 సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కొణతాల రత్న కుమారి, జెర్రిపోతుల ఉమామహేశ్వరి శ్రీను, పండూరి రఘు, గండు బోయిన సత్తిబాబు, అనసూరి అప్పారావు, తలారి కాశీనాయుడు, కరణం రమణ, కరణం కోటి, రెండు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

సంతోష్‌కు ఆత్మీయ పురస్కారం



సంతోష్‌కుమార్‌ను సత్కరిస్తున్న ట్రస్టు ప్రతినిధులు

ప్రజాశక్తి -ములగాడ : మల్కాపురం చెందిన కాకి సంతోష్‌కుమార్ చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వత్ పరిషత్ నందు ఆత్మీయ పురస్కార అవార్డు అందించారు. ఈ అవార్డును సంతోష్‌కుమార్‌కు వివిఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నవీన్ కుమార్, కేంద్ర విద్యుత్ పరిశ్రమల శాఖ మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి ప్రదానం చేశారు. తెలంగాణ పర్యాటక శాఖ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ సమక్షంలో సంతోష్‌కుమార్‌ను సత్కరించారు.

నిత్యావసర సరుకులు అందజేస్తున్న వాసవి ట్రస్టు సభ్యులు

వాసవి స్వయం సేవా ట్రస్టు వితరణ

ప్రజాశక్తి-అనకాపల్లి

స్థానిక వాసవి స్వయం సేవా ట్రస్టు సంక్రాంతి కానుకల పేరిట ఆదివారం 50 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి రూ.2 వేలు విలువైన నిత్యావసర సరుకులను అందజేసింది. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ గ్రంధి శేష కుమార్ మాట్లాడుతూ ఆరేళ్లుగా సంక్రాంతి కానుకలను నిరుపేదలకు అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి కడిమిశెట్టి సతీష్ ఆర్థిక సహకారం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బత్తుల శేష గణపతిరావు, ప్రెసిడెంట్ బత్తుల నాగమణి, బిల్లపాటి కృష్ణకుమార్, నుదురుపాటి తాతాజీ, బత్తుల వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

సెలవు దినాల్లో గ్రంథాలయంలో చదవండి

ప్రజాశక్తి అచ్యుతాపురం

సెలవు దినాలలో విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదవాలని అచ్యుతాపురం గ్రంథాలయ అధికారి దొడ్డి కోటేశ్వరరావు అన్నారు. అచ్యుతాపురం శాఖ గ్రంథాలయంలో ఆదివారం చిల్డ్రన్స్ క్లబ్ కార్యక్రమంలో భాగంగా పిల్లలతో పుస్తకాలు చదివించారు. ఈ సందర్భంగా పిల్లలతో నీతి కథలు పుస్తకాలు చదివించి, వారిచేత వాటి భావాలు చెప్పించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రంథాలయంలో పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానం పెరుగుతుందన్నారు ప్రపంచంలో జరిగే కరెంట్ అఫైర్స్ తెలుస్తాయని చెప్పారు. సెలవు దినాల్లో బయట తిరగడం వల్ల ద్వారా చెడు వ్యసనాలకు గురవుతారనిచ తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్యుత స్కూల్ టీచర్ కుమార్ రాజా పిల్లలకు నీతి కథల సారాంశం చెప్పి వివరించారు.

శ్మశానవాటికలో బోరు ఏర్పాటుకు శంకుస్థాపన

ప్రజాశక్తి- కశింకోట

మండలంలోని జి.భీమవరం పంచాయతీ శింగవరం గ్రామంలో శ్మశానవాటికలో బోరు నిర్మాణం కోసం సర్పంచ్ హనుమంతు వెంకట లక్ష్మణరావు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇంత వరకు దహన సంస్కారాలు చేసి దూరంగా వెళ్లి స్నానం చేస్తున్నారని, ఈ బోరు ఏర్పాటుతో ఆ కష్టాలు తీరనున్నాయని తెలిపారు. మండల పరిషత్ నిధులతో ఈ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ వెంకట లక్ష్మణరావు

జిఓ 1ని రద్దు చేయాలి

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు అయ్యన్న

ప్రజాశక్తి-నర్సీపట్నం రూరల్: జిఒ 1ని వెంటనే రద్దు చేయాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన తుగ్లక్ నిర్ణయాలతో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు విమర్శించారు. ఆదివారం నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, అధికారంలోకి వస్తే ఆరు లక్షల ఉద్యోగాలు తీస్తామని చెప్పిన జగన్‌రెడ్డి ఈ మూడున్నరేళ్లలో ఎన్నితీశారన్నారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ప్రభుత్వం తప్పుడు జిఒలు తెచ్చి నిరంకుశంగా వ్యవహరిస్తుందని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వంలో జగన్మోహన్‌రెడ్డి పాద యాత్రకు ఎటువంటి ఆటంకం కలగకుండా అప్పటి తమ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని గుర్తు చేశారు. ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సభలు, పాదయాత్రలు రాజ్యాంగం కల్పించిన హక్కు అని భావించి జగన్ పాదయాత్రకు అనుమతి ఇవ్వడం జరిగిందని చెప్పారు. వైసిపి పాలనపై ప్రజలందరూ విసిగి పోయారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు బుద్దా నాగ జగదీశ్వరరావు, పార్టీ సెక్రటరీ లాలం కాశీనాయుడు, జెడ్పీటీసీ సుకల రమణమ్మ, టీడీపీ మండల అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అయ్యన్న

మాకవరపాలెం: టిడిపితోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు తెలిపారు. మండలంలో శెట్టిపాలెం, బీమ బోయన పాలెం, దుంగలవానిపాలెం పంచాయతీలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి హయంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో చింతకాయల రాజేష్, మండల పార్టీ అధ్యక్షుడు ఆర్‌వై పాత్రుడు, సర్పంచ్ అల్లు రామనాయుడు, రుత్తుల కిషోర్, సర్పంచ్ దుంగల వెంకటరమణ, మాజీ జెడ్పిటీసి రుత్తుల శేషు కుమార్, మాజీ వైస్ ఎంపిపి వెంకటరమణ, కోసూరు శ్రీను, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నేతలు

యువశక్తి సభకు తరలిరావాలి

ప్రజాశక్తి-పాయకరావుపేట: శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో ఈనెల 12న జరిగే జనసేన యువశక్తి బహిరంగ సభకు జన సైనికులు వేలాదిమంది తరలి రావాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్త పిలుపునిచ్చారు. ఆదివారం పాయకరావుపేట పట్టణంలోని జనసేన కార్యాలయంలో జనసేన నాయకులకు డెలిగేట్ పాసు ఐడి కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధికార ప్రతినిధి యువశక్తి ఉత్తరాంధ్ర అక్కుల్ రామ్మోహన్, యువత అధ్యక్షుడు గడ్డం చైతన్య, గుంటపల్లి మాజీ ఎంపీటీసీ పల్లెల దుర్గారావు, జనసేన వీర మహిళలు నారపరెడ్డి పద్మ, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు కేసులు సరికాదు

ప్రజాశక్తి-నక్కపల్లి: మండలంలోని రాజయ్యపేట గ్రామంలో జరిగిన గ్రామసభలో ప్రశ్నించిన జన సైనికులపై గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, గ్రామ సర్పంచ్ అక్రమ కేసులు బనాయించడం తగదని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ అన్నారు. రాజయ్యపేటలో జరిగిన సంఘటనను జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్ గాంధీ, శివదత్ ల దృష్టికి జనసేన నాయకులు పిక్కి స్వామి తదితరులు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా శివ దత్ మాట్లాడుతూ, పంచాయతీలో రూ.40 లక్షలతో జరిగిన జమా ఖర్చులపై గ్రామానికి చెందిన జనసైనికులు పిక్కి స్వామి, మైలపల్లి ప్రసాదు, పిక్కి కోటి బయట పెట్టినందుకు గాను వారిపై తప్పుడు కేసులు బనాయించడం సరైంది కాదన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో.. సావిత్రిబాయిపూలే జయంతి

ప్రజాశక్తి-గొలుగొండ స్థానిక కేజీబీవీలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. యుటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈనెల 3వ తేదీ నుండి 8వ తేదీ వరకు ప్రతి పాఠశాలలోనూ సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు వి.శ్రీలక్ష్మి మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయుని అని అన్నారు. మహాత్మ జ్యోతిరావుపూలే ఆలోచనల ప్రకారం ముందుగా తన భర్త దగ్గర తాను చదువు నేర్చుకుని తర్వాత ఉపాధ్యాయునిగా బాలిక విద్యాలయాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అనేకమంది మహిళలు ప్రస్తుతం ఎంతో ముందంజలో అభివృద్ధి పథంలో నిలిచారన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయాన్ని ముందుకు తీసుకెళుతూ ఈ సమాజంలో మహిళలందరూ అత్యున్నతమైన స్థానాల్లో ఉండాలని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతమైన స్థానాల్లోకి వెళ్లడానికి కష్టపడి చదవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా యూటీఎఫ్ ఉపాధ్యక్షురాలు గాయత్రి, గొలుగొండ మండల సెక్రటరీ చిట్టియ్య, ఉపాధ్యక్షులు సాంబమూర్తి పాల్గొన్నారు

మాట్లాడుతున్న శ్రీలక్ష్మి

ఘనంగా 'మేలుకొలుపు'

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని పుత్తడిగైరంపేట గ్రామంలో మేలుకొలుపు కార్యక్రమం నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా మేలుకొలుపులలో భాగంగా రోలుగుంట మండలం పరిధి బెన్నగోపాలపట్నం నుండి వచ్చిన పలువురు ప్రతి ఇంటికి తిరిగారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ పత్తి రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు.

కీర్తనలు ఆలపిస్తున్న భక్తులు

దగ్ధమవుతున్న గడ్డి ట్రాక్టర్

గడ్డి ట్రాక్టర్ దగ్ధం

ప్రజాశక్తి -కోటవురట్ల: మండల కేంద్రంలో సంతబైల వద్ద గడ్డి లోడ్‌తో వెళుతున్న ట్రాక్టర్ దగ్ధమైంది. ట్రాక్టర్‌కు విద్యుత్తు వైర్లు తగలడంతో మంటలు వ్యాపించి దగ్ధమవుతుండటంతో వెంటనే అప్రమత్తమైన స్థానికులు నీళ్లను చల్లి మంటలను నియంత్రించారు.

అందజేసిన కుట్టుమిషన్లు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు, సైకిళ్ల పంపిణీ

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: స్థానిక శారద నగర్ లో రోటరీ క్లబ్ భవనంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్లు, కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ పాలకవర్గం సభ్యులు మాట్లాడుతూ, ఇప్పటికే రక్తదాన శిబిరాలు, పల్స్ పోలియో వంటి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. వికలాంగులకు 5 వీల్ చైర్లు, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు 28 సైకిళ్ళు, మహిళలకు 26 కుట్టుమిషన్లు అందజేశామన్నారు. రోటరీ క్లబ్‌కు బిల్డింగ్‌ను విరాళంగా అందజేసిన దంగేటి లక్ష్మణ్‌మూర్తి కుమారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ సుతాపల్లి అప్పలరాజు, సెక్రటరీ జంపన నాగేంద్ర రాజు, ట్రెజరర్ గ్రంథి ఫణి, పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ సుతాపల్లి శ్రీకాంత్, అసిస్టెంట్ గవర్నర్ నారాయణరావు, సభ్యులు పాల్గొన్నారు. ఈనెల 26న వాసవి కళ్యాణ మండపం వద్ద స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బ్లడ్ క్యాంప్ చైర్మన్ జాలుమూరి రాజ్ కుమార్ తెలిపారు.

నగదు ఇస్తున్న కార్మిక సంఘం రాష్ట్ర నేతలు

బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-రావికమతం: మండలంలో కవగుంట గ్రామంలో శ్రీ దుర్గా భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు అనారోగ్యానికి గురి కావడంతో సంఘం తరపున రూ.2000 చొప్పున ఆగ్రో అడ్వయిజరి కమిటీ చైర్మన్ దాసరి వరహాలు సమక్షంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ప్రగడ నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు పచ్చికూర వరహాలు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు అనారోగ్యానికి గురైతే సంఘం నుంచి ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. ఆకలి శివ, సిద్ధాకృష్ణ ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురి కావడంతో ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. సంఘ సభ్యులు ప్రతి నెల సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తలుపుల నాయుడు, పి.అచ్చం నాయుడు, ఎస్.వెంకటి, మణికంఠ, ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పనులు చేయిస్తున్న ఆర్మీ నాయుడు

పారిశుధ్య పనులు

ప్రజాశకి-చీడికాడ: గ్రామంలో వాడుక నీరు రోడ్డుపైకి చేరి గ్రామస్తులు రాక పోకలకు పడుతున్న ఇబ్బందులు గుర్తించిన వైసీపీ నాయకుడు ఆర్మీ నాయుడు నడుం బిగించి పారిశుధ్య పనులు చేయిస్తున్నారు. తురువోలు పంచాయతీ తంగుడుబిల్లి గ్రామంలో డ్రైనేజీ కాలువలో చెత్త పేరుకు పోవడంతో పాటు వాడుక నీరు రోడ్డుపైకి చేరడంతో గ్రామంలో గ్రామంలో వైసీపీ నాయకుడు ఆర్మీ నాయుడు తన సొంత నిధులతో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆర్మీ నాయుడు విలేకరులతో మాట్లాడుతూ, మంత్రి బూడి ముత్యాల నాయుడు ప్రోత్సాహంతో తన స్వగ్రామం శుభ్రంగా ఉండాలనే సదుద్దేశంతో ఈ పనులు చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ వర్కర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

ఎలక్ట్రికల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: బలిఘట్టం బ్రహ్మ లింగేశ్వర స్వామి ఆలయ సమీపంలో విజయలక్ష్మి దుర్గ ప్రైవేట్ ఎలక్ట్రికల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఎలక్ట్రికల్ కంపెనీలు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డివి సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఐదు లక్షల మంది ఎలక్ట్రికల్ వర్కర్లు సభ్యులుగా ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం సహకారం సరిగా లేకపోవడంతో వర్కర్స్ కొన్ని ఇబ్బందులకు ఎదురవుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రికల్ వర్కర్స్‌ను ఆదుకోవాలని కోరారు. ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ సమావేశానికి ప్రతినెల హాజరవ్వాలని, పొదుపు చేస్తే అన్ని విధాలా అసోసియేషన్ ఆదుకుంటుందని తెలిపారు. ప్రతి సంవత్సరం జనవరి 27న ఎలక్ట్రికల్ డే జరుపు తున్నామన్నారు. రాష్ట్రంలో ఎలక్ట్రికల్ వర్కర్స్ ఐక్యతతో ఉండాలని, అప్పుడే ఏదైనా సాధించుకోగలమని ఆయన అన్నారు. ప్రమాదం బారిన పడిన వర్కర్స్‌ను యునైటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీ నుండి ఆదుకుంటుందని ఇన్సూరెన్స్ సభ్యులు ఇక్బాల్, రమణ తెలిపారు. ఎలక్ట్రికల్ వర్కర్లు భీమా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాలాజీ, కోటేశ్వరరావు, నర్సీపట్నం ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ సెక్రటరీ డి.వెంకట సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న రాష్ట్ర నాయకులు

మాట్లాడుతున్న అప్పలరాజు

దళితులపై దాడి చేసిన వారిని

తక్షణమే అరెస్టు చేయాలి

ప్రజాశక్తి -నక్కపల్లి: మండలంలోని ఉద్దండపురంలో దళితులను కించపర్చుతూ, దాడి చేసి అవమానం పరిచిన గ్రామానికి చెందిన అగ్రవర్ణ పెత్తందారులను వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. ఆదివారం బాధిత దళితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 5న ఇరు వర్గాలతో మాట్లాడడానికి ఎస్ఐ పిలిపించగా, ఆమె సమక్షంలోనే గ్రామానికి చెందిన అగ్రవర్ణ పెత్తందార్లు దాడి చేసి గాయపరచడం జరిగిందని, దాడి జరిగి నాలుగు రోజులు అవుతున్నా పోలీసులు కేసు నమోదు చేసి ఊరుకున్నారే తప్ప దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపలేదని తెలిపారు. దాడి చేసిన వారిని పోలీసులు రిమాండ్‌కు తరలించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు, హత్యాయత్నం కేసు కూడా నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ ఘటనపై అనకాపల్లి జిల్లా ఎస్‌పి స్పందించి దోషులను కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. భయంగా ఉన్న దళితులకు రక్షణ కల్పించాలని, వారికి ఆర్థికంగా సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.నానాజీ, పులి శ్రీను, పులి మారతమ్మ, పులి నూకరత్నం, బీదా లోవతల్లి, నీలా నాగమణి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సమావేశం

ప్రజాశక్తి-రావికమతం: ఉపాధి హామీ పనులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు సూచించారు. కవగుంట గ్రామంలో ఆదివారం రామాలయం వద్ద ఉపాధి కూలీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కూలీలకు రోజుకి రూ.255 తక్కువ లేకుండా చెల్లిస్తుందన్నారు. పంట కాలువలు, మట్టి రోడ్లు, చెరువులు, శ్మశానాలు, భూమి చదును వంటి తదితర అభివృద్ధి పనులు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ మోహన్, ఎఫ్‌ఎ వరహాలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పరీక్షలు చేస్తున్న వైద్యులు

400 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి- రావికమతం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అనకాపల్లికి చెందిన ఎంవీ క్లినిక్ గుండె వ్యాధుల వైద్యులు దివాకర్ ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణులు వై.నాయుడు, డయాబెటిక్ వైద్యులు మానస తదితరులు 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరంలో 120 మందికి గుండె, 25 మందికి కంటి సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి వైద్య సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలరాజు, తోటకూరపాలెం ఆర్‌ఎంపీ వైద్యులు వెంకటేష్, గ్రామ సర్పంచ్ గంజ మోది నాయుడు, జడ్పీ హైస్కూల్ చైర్మన్ కసిరెడ్డి ప్రసాద్, జనసేన నాయకులు సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వైశ్యరాజు జ్యూయలర్స్ ఆధ్వర్యాన..

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

- సమైక్య అపార్టుమెంట్ ప్రాంగణంలో సందడే సందడి
- జోష్ నింపిన సంక్రాంతి సంబరాలు
- డ్యాన్సులతో ఆకట్టుకున్న చిన్నారులు, కోలాటంతో చిందేసిన మహిళలు

ముగ్గులు వేస్తున్న మహిళలు

ప్రజాశక్తి - గాజువాక

వైశ్యరాజు జ్యూయలర్స్ సహకారంతో 'ప్రజాశక్తి' ఆధ్వర్యంలో గాజువాక సమీపంలోని తోకాడ సమైక్య అపార్టుమెంట్ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలు ఆద్యంతం ఉత్సాహాన్ని నింపాయి. చిన్నారుల డ్యాన్సులు, మహిళల కోలాటం ఆకట్టుకున్నాయి. సంక్రాంతి సంబరాలు, ప్రజాశక్తి విశాఖ ఎడిషన్ 25వ వార్షికోత్సవం సందర్భంగా తలపెట్టిన ఈ ముత్యాల ముగ్గుల పోటీల్లో గాజువాక, తోకాడ ప్రాంతాల్లోని సమైక్య అపార్టుమెంట్, స్వర్ణసాయి ఎన్‌క్లేవ్, సిరి అపార్టుమెంట్, గ్రీన్ లైఫ్ అపార్టుమెంట్‌ల నుంచి మహిళలు పాల్గొన్నారు. రంగురంగుల ముగ్గులతో అబ్బురపరిచారు. వేదిక ప్రాంగణం వద్ద వైశ్యరాజు జ్యూయలర్స్ వారు ఉచితంగా మహిళలకు మెహందీ పెట్టారు.

ఉదయం 9 గంటలకే ఈ ముగ్గుల పోటీలు ఆరంభమయ్యాయి. సంక్రాంతి కళ ఉట్టిపడేలా రంగవల్లులను మహిళామణులు తీర్చిదిద్దారు. సేవ్ వైజాగ్ స్టీల్, సేవ్ బ్యాంకింగ్ సెక్టార్, సేవ్ గర్ల్ చైల్డ్ ఇతివృత్తంగా వేసిన ముగ్గులు ఆలోచింపజేశాయి. అనంతరం న్యాయనిర్ణేతలు విజేతలను ప్రకటించారు మొదటి బహుమతిని ఎల్.అరుణ కుమారి, రెండో బహుమతిని వై.జ్యోతి, మూడో బహుమతిని బి.బిందు, నాలుగో బహుమతిని జి.నవ్య, ఐదో బహుమతిని వై.మాధవి, ప్రత్యేక బహుమతిని జి.స్వప్న దక్కించుకున్నారు. వారికి అతిథులు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలను బహూకరించారు.

ప్రథమ బహుమతి పొందిన ముగ్గు

కోలాటంతో ఆకట్టుకున్న సమైక్య అపార్టుమెంట్ మహిళలు

అరుణకుమారికి బహుమతి అందజేస్తున్న అతిథులు

సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలి : వక్తలు

తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వక్తలు అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా వేదిక వద్ద ఏర్పాటు చేసిన సభలో తొలుత ప్రజాశక్తి విశాఖ బ్రాంచి మేనేజర్ ఎం.వెంకటేశ్వరరావు ప్రారంభోపన్యాసం చేశారు. సంక్రాంతి పండగ ఆవశ్యకతను తెలియజేశారు. ప్రజాశక్తి కళలను, సంస్కృతీ సంప్రదాయాలను కాపాడేందుకు విశేష కృషి చేస్తోందన్నారు. ప్రకృతి విపత్తుల వేళ బాధితులకు విరాళాల సేకరణ ద్వారా ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. ముగ్గుల పోటీలకు జడ్జిగా వ్యవహరించిన ఐద్వా స్టీల్ జోన్ కార్యదర్శి వేణు మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడవాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రాధాన్యతను తెలియజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన జివిఎంసి 71వ వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు మాట్లాడుతూ ముగ్గుల పోటీలను నిర్వహించిన ప్రజాశక్తి యాజమాన్యాన్ని అభినందించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వైశ్యరాజు జ్యూయలర్స్ గాజువాక బ్రాంచి జనరల్ మేనేజర్ ఎ.రామ్మోహన్‌రావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల్లో తమను భాగస్వామ్యం చేసినందుకు ప్రజాశక్తికి కృతజ్ఞతలు తెలిపారు. ముగ్గులతో చైతన్యం నింపిన మహిళలను అభినందించారు. కార్యక్రమంలో సమైక్య అపార్టుమెంట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తౌడన్న, మహిళా కమిటీ అధ్యక్షులు మణి, కార్యదర్శి స్వప్న, తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి డెస్క్ ఇన్‌ఛార్జి కె.అప్పలనాయుడు వందన సమర్పణ చేశారు.

పార్టీ కోసం పాటుపడితే మంచి గుర్తింపు

- వైసిపి ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-పాయకరావుపేట: ప్రభుత్వంపై దుష్ట చతుష్టయం చేస్తున్న విష ప్రచారాన్ని రాబోయే ఎన్నికల్లో తిప్పి కొట్టి ఇంటికి సాగనంపాలని టిటిడి ఛైర్మన్, వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, ఎల్లో మీడియా ప్రభుత్వంపై మాయమాటలతో దుష్ప్రచారం చేస్తూ తప్పుదోవ పట్టిస్తున్నారని, వారి మాటలు నమ్మితే పేద ప్రజలు మోసపోయి పథకాలకు దూరమైపోతారన్నారు. మండల కేంద్రంలో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు అధ్యక్షతన నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ప్రతి ఇంటికీ ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని వివరించాలన్నారు. పార్టీలో మనస్పర్థలను పక్కన పెట్టి పాయకరావుపేట నుంచి ఎమ్మెల్యే గొల్ల బాబూరావును గతం కంటే ఎక్కువ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ కోసం కష్టపడిన వారికి భవిష్యత్తులో న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ పరంగా ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, ఎంపీ బి.సత్యవతి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకటరామయ్య, చెంగల వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ డివీ సూర్యనారాయణరాజు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్, వ్యవసాయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చిక్కాల రామారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గూటూరు శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షులు బాబురావు, జడ్పిటిసి లంక సూర్యనారాయణ, ఎంపీపీ పార్వతి తాతారావు, సర్పంచ్ గారా ఉష శ్రీ ప్రసాద్, నియోజవర్గ నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైవి సుబ్బారెడ్డి

సుబ్బారెడ్డిని కలిసిన ఎంపిటిసిలు

కోటవురట్ల: ఎంపిటిసి రాంబాబు, బికేపల్లి ఎంపీటీసీ సభ్యులు వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు మండలంలో సమస్యలతో పాటు గ్రామీణ ప్రాంత ఆలయాలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి -కోటవురట్ల: మండల కేంద్రంలో బాలికల బాలికల వసతి గృహం విద్యార్థు నులకు అల్లాడి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సురేష్ 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలికలు అత్యున్నత ప్రతిభ కనబరిచేందుకు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ అన్ని రంగాలలో మహిళలు ముందుండాలన్నారు. కష్టపడి చవిదివేత మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. బాగా చదువుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యుఓ రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ ఇస్తున్న ట్రస్టు నిర్వాహకుడు